ప్రజాశక్తి
శనివారం 22 మార్చి 2025 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

ప్రజారోగ్యానికి ఆర్థిక భరోసా

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి- సంతమాగులూరు

కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ జ్యోతిర్మయి అధ్యక్షతన శుక్రవారం ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం 80 మంది లబ్ధిదారులకు సిఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. రూ.9 లక్షలకు ఎల్ఒసి పత్రాలను అందజేశారు. అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక నియోజకవర్గంలో 439 మంది సిఎం సహాయనిధి ద్వారా లబ్ధి పొందారన్నారు. తొలుత అనారోగ్యంతో మాట్లాడుతూ గురిజేపల్లి మాజీ సర్పంచి పెరుమాళ్ళ వీరయ్యను వారికి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన నూతల పాటి నల్ల వెంకటేశ్వర్లు, ప్రమాద వశాత్తు అగ్ని ప్రమాదంలో గాయపడిన రాయపూడి అనిల్ మాతమూర్తిని పరామర్శించారు. చవిటిపాలెంలో మృతి చెందిన టిడిపి నాయకులు మర్లపాటి ప్రసాద్, దుగ్గింపూడి శివయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు కె. రవిబాబు, నాయకులు తేలప్రోలు రమేష్, చేవూరి వాసు రెడ్డి, అట్లా పెద్ద వెంకటరెడ్డి,సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు సన్నెబోయిన గురు యాదవ్, వెంకటరావు, వేముల లక్ష్మయ్య, పసుపులేటి కోటేశ్వరరావు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

ఇంటి నెంబర్ కోసం నిరీక్షణ..!

- పాతికేళ్లగా ఎదురు చూపులు
- గుర్తింపు కార్డుల కోసం ఇక్కట్లు
- పట్టించుకోని అధికారులు
- ఆవేదన చెందుతున్న ప్రజలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పాలన సౌలభ్యం కోసం ప్రతి ఇంటికి నెంబర్ తప్పనిసరి చేశారు. ఇంటి నెంబర్లు లేక పాతికేళ్ల నుంచి యర్రగొండపాలెం పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారంటే ఆశ్చర్యం కలగక మానదు. సమస్యను అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవు.

యర్రగొండపాలెం పంచాయతీలో 20 వార్డులు ఉన్నాయి. 5,714 గృహాలు ఉన్నాయి వాటిలో 25 వేల మంది నివసిస్తున్నారు. ఏ వీధిలో చూసినా కొన్ని గృహాలకు ఇంటి నెంబర్లు కనిపించవు. సుమారు 5 వేల ఇళ్లకు నెంబర్లు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఇంటి నంబరు లేని కారణంగా రేషన్‌కార్డులు మంజూరు కాక, ఆధార్ కార్డు, రిజిస్ట్రేషన్, పాన్‌కార్డు, తదితర సదుపాయాలు పొందలేక అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. విద్యార్థులు ధ్రువీకరణ పత్రాలు పొందాలన్నా ఇంటి నెంబర్లు అవసరం. ఇంత ప్రాముఖ్యం ఉన్నప్పటికీ యర్రగొండపాలెం గ్రామ పంచాయతీలో 2001 నుంచి ఇళ్లకు నెంబర్లు కేటాయించలేదు. కొత్త గృహాలు, కొనుగోలు గృహాలు, అపార్టుమెంట్లకు పంచాయతీ అధికారులు నెంబర్లు కేటాయించక పోవడంతో ప్రజలుఇబ్బందులు పడుతున్నారు.

ఇంటి నెంబర్ ఉంటేనే ఓటుహక్కు..

ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు కొత్తగా ఓటు హక్కు పొందాలంటే ఇంటి నెంబర్ తప్పనిసరిగా దరఖాస్తులో నమోదు ▶ 2లో



నెంబరు లేని ఇల్లు

పగటి ఉష్ణోగ్రతల పట్ల

అప్రమత్తంగా ఉండాలి

బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

రోజురోజుకు పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. వడగాల్పుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రణాళికపై అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి నుంచి జూన్ వరకూ జిల్లాలో ఎండ తీవ్రత, వడగాల్పులు ఎక్కువగా ఉండే ప్రమాదం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఎండలో తిరగకుండా చల్లటి ప్రదేశంలో ఉండాలన్నారు. ఎండలోకి వచ్చేటప్పుడు టోపీలు , గొడుగులు వినియోగించాలన్నారు. కాటన్, తెల్ల రంగు దుస్తులను ధరించాలన్నారు. బయట పనులను ఉదయానే లేదా సాయంత్రం సమయంలో చూసుకోవాలన్నారు. ప్రజలు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీళ్లు, మజ్జిగ, గ్లూకోజ్‌ను ఎక్కువగా తీసుకోవాలన్నారు. గదులలోకి వేడి ఎక్కువగా రాకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంట్లో ఎవరికైనా ఒళ్ళు వెచ్చబడినట్లైతే వెంటనే డాక్టరు సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఇంట్లో ఒఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఎండ తీవ్రత పెరుగుతున్న కారణంగా ప్రతి మండలంలో నాలుగేసి చలివేంద్రాల ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో ఎక్కువ సంఖ్యలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. బస్టాండ్, రైల్వే స్టేషన్లు, ఆటోస్టాండ్లు, పబ్లిక్ ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధి పనులు జరిగే ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు, షామియానాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వడదెబ్బ తగిలిన వారికి తక్షణమే వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. 108,104 వాహనాలను అన్ని సౌకర్యాలతో అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పిహెచ్‌సి, సిఎస్ సి కేంద్రాలలో మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వేసవిలో విద్యార్థులు ఎక్కువగా తీసుకొనేలా విద్యా శాఖాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కరపత్రాలు, ఫ్లెక్సీల ద్వారా వేసవికాలంలో వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన పనులు, చేయకూడని పనులను తెలుపుతూ బస్టాండులు, రోడ్ల కూడళ్ళ వద్ద, రైల్వే స్టేషన్‌లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కూలీ పనులను మధ్యాహ్నం 12 గంటల ముగించాలన్నారు. తిరిగి సాయంత్రం 4 గంటల తర్వాత పనులు చేసుకోవాలన్నారు. అగ్నిమాపక వాహనాలలో నీరు నింపి సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అగ్నిమాపక శాఖాధికారులకు తెలిపారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వెంకట మురళి



చేనేతలతో టిడిపి నియోజకవర్గ అధికార ప్రతినిది మహేంద్ర నాథ్

చేనేతల అభివృద్ధే టిడిపి లక్ష్యం

టీడీపీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్

ప్రజాశక్తి-చీరాల

చేనేతల అభివృద్ధే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని, నాటి నుంచి నేటి వరకు చేనేతలకు చేయూతనిస్తోంది టిడిపినే అని నియోజకవర్గ అధికార ప్రతినిధి మద్దలూరి మహేంద్ర నాథ్ అన్నారు. శుక్రవారం స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి, ముక్కోనపు పార్కు సెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన నివాళులు అర్పించారు. అనంతరం గడియార స్తంభం సెంటర్‌లో థాంక్యూ సీఎం కార్యక్రమంను చేనేతలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన చేనేతలతో పాదయాత్రగా వచ్చి సిఎం నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ చిత్రపటానికి మహేంద్ర నాథ్, ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత, చేనేత కార్మికులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేతలకు గతంలో రుణమాఫీ చేసిన ఘనత చంద్రబాబుదేనని గుర్తుచేశారు. చంద్రబాబు స్ఫూర్తితో చేనేతల ఇళ్లకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు మంత్రి లోకేష్ కృషి చేశారన్నారు. అలాగే మన శాసనసభ్యులు మద్దలరి మాలకొండయ్య చీరాల నందు టెక్స్టైల్ పార్క్ ఏర్పాటుకు కృషి చేస్తున్నారని అన్నారు.

ఎస్సీ వర్గీకరణపై పునరాలోచించాలి

ప్రజాశక్తి-బాపట్ల

ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వం పునరాలోచించాలని అంటరానితనం నిర్మూలన పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జి.చారువాక అన్నారు. పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు దళిత నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం పునరాలోచించి దళితవాడల్లో ఇంటింటికీ తిరిగి జనాభా లెక్క తీసి వర్గీకరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జై భీమ్రావు పార్టీ బాపట్ల నియోజకవర్గ కన్వీనర్ కొచ్చర్ల వెనయ్ రాజు, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు, రాష్ట్ర మాలమహానాడు అధికార ప్రతినిధి శీలం రోజున బాబు, గుదే రాజారావు, గొర్రెముచ్చు వందనం, కాగిత వరప్రసాద్, పర్రే కోటయ్య, కొరగంటి శ్యాము, జోగి ప్రసంగి, తురిమెళ్ళ అమ్మేశ్వరరావు, పేర్లి కాంతారావు, రేగులగడ్డ చంద్రశేఖర్, దాసి నాగేశ్వరరావు, హేమంత్ పాల్గొన్నారు.

పేరు మార్పు / సవరణ

నేను గుంటగాని పి ఆనంద్ S/o గుంటగాని కొండయ్య, నివాసం : డోర్ నెం. 1-34, న్యూవాటర్ ట్యాంక్ రోడ్డు, తాడికొండ, గుంటూరుజిల్లా.

ప్రస్తుతం నా ఆధార్‌కార్డులో గుంటగాని పి ఆనంద్ అని తప్పుగా నమోదు కాబడ్డది. ప్రస్తుతం పేరుమార్పు/సవరణ చేయగా **గుంటగాని ప్రేమానందం** S/o **గుంటగాని కొండయ్య** (GUNTAGANI PREMANANDAM S/o GUNTAGANI KONDAIAH)గా మార్పు చేయడం జరిగినది. నేటి నుండి నా పేరును **గుంటగాని ప్రేమానందం, S/o గుంటగాని కొండయ్య** గా పిలవబడును. (ఆధార్‌కార్డులో మార్పు గురించి)

IN THE COURT OF THE MVACT CUM II ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD

M.V.O.P.No. 1302 OF 2024

Between:

Thota Sudheer and another ...Petitioners

A N D

Ch. Venugopal & Others ...Respondents

To,

1. Nakkala Joseph, S/o. Markendeya, Aged: 54 years, Occ: Driver, R/o. 2-76, Akberpeta, Bapatla Mandal and District, AP-522101.

Please take notice that the above petitioner had filed the case for grant of compensation for the death of by name Thota Chatanya, in a motor vehicle accident which occurred on 04-12-2023 under the limits of **P.S. Nalgonda Rural.** The above case is posted to **17-04-2025 at 10.30 AM** for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either in person or through an Advocate, else the case will be decided exparte.

[BY ORDER OF THE COURT]

Sd/- **K. ANAND REDDY,**
D. VENKAT RAMANA, Advocates,
Counsel for the Petitioners,
Off: Flat No. 212, Jamuna Towers, Malakpet, Hyderabad-500036.
Cell: 9848052455, 9848051707

ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ పోయినది

వేల్పూరి పద్మలత భర్త బోరుగడ్డ మోహన్ రావు, వయస్సు 48 సం.లు, డోరు నెం.51-1-140, కబాడిపాలెం, ఒంగోలు టౌను, ప్రకాశం జిల్లా అను నేను తెలియజేయునది ఏమనగా

నా తాలూకు ఒంగోలు స.రి.వారి ఆఫీసులో పోతూరి కోదండరామ బాలాజీ తండ్రి జానకి సుబ్రహ్మణ్యం గారి పేరటరిజిష్టరు కాబడిన ఒరిజినల్ లింకు డాక్యుమెంటు నెం.776/2006 గల దస్తావేజును తీసుకొని నేను తేది:07-03-2025న కబాడిపాలెం నుండి రైల్వే స్టేషన్ కు నా బైకుపై వెళుతుండగా నా బైకులో వున్న ఒరిజినల్ లింకు దస్తావేజు ఎక్కడో జారి పడిపోయినది. సదరు ఒరిజినల్ డాక్యుమెంటు పోయిన విషయం గమనించి నేను అంతా వెతికి, అందరిని విచారించాను, దొరకలేదు దొరికిన వారు కానీ ఈ క్రింది చిరునామాకు గాని లేదా ఫోన్ నెంబర్ గానితెలియపరచవలసిందిగా కోరుచున్నాను.

ఇట్లు
వేల్పూరి పద్మలత
భర్త బోరుగడ్డ మోహన్ రావు,
కబాడీ పాలెం, ఒంగోలుటౌన్, ప్రకాశం జిల్లా.
సెల్ నెంబర్ 7386887914

పబ్లిక్ నోటీస్

ప్రకాశం జిల్లా, నాగులుప్పలపాడు మండలం, మెట్టువారిపాలెం (రాపర్ల పంచాయితి) గ్రామ కాపురస్తులు ఏకాంబరం నాగేశ్వరరావు గారి కుమారుడు ఏకాంబరం మారుతీప్రసాద్ గారు నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా

తేది:20-03-2025వ తేది అనగా గురువారం ఉదయం 10-00ని.లకు నేను మెట్టువారిపాలెం గ్రామం నుండి ఒంగోలుకు బయలు దేరినాను. నేను మార్గ మధ్యంలో నాగులుప్పలపాడు బస్టాండు సెంటరులో అగి నా వ్యక్తిగత అవసరముల నిమిత్తము కొన్ని డాక్యుమెంట్లు జిరాక్సు కొసమని అగి నా భ్యాగును పరిశిలించగానే భ్యాగునందు వుంచిన నాకు సంబందించిన అస్థి కి సంబందించిన లింకు డాక్యుమెంటు నెం.1369/ 2010 కనిపించకుండా పోయినవి. నేను బస్టాండుకు వచ్చిన సమయములో అక్కడ రద్దీ ఎక్కువగా వుండుట వలన నేను గమనించలేక పోయాను. నేను చుట్టుప్రక్కల వారిని విచారించినను ఎటువంటి ఫలితము లేకపోయినది.

కావున యావన్మందికి తెలియజేయుట ఎమనగా సదరు పైన పేర్కొన్న డాక్యుమెంటు నెం. 1369/2010 ఎవరికైన దొరికిన ఎడల నాకు గాని లేదా మా లాయర్ గారికి గాని తిరిగి ఇచ్చిన వారికి తగిన పారితోషికము ఇవ్వబడును.

లాయర్ గారి చిరునామా
రామకృష్ణ A.V
సెల్: 9848624147
డోర్ నెంబర్ 37-1-4(122/3)
సంతపేట, ఒంగోలు,
ప్రకాశం జిల్లా

ఇట్లు
ఏకాంబరం మారుతీప్రసాద్
తండ్రి ఏకాంబరం నాగేశ్వరరావు మెట్టువారిపాలెం (రావర్ల పంచాయితి) నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా, సెల్ నెంబర్ 9959900983

ఇంటి నెంబర్ కోసం నిరీక్షణ..!

(మొదటిపేజీ తరువాయి)

చేయాలి. ఇంటి నంబర్ లేకుంటే ఆన్‌లైన్‌లో ఓటు నమోదు కావడం లేదు. దీంతో కొత్తగా ఓటుకు దరఖాస్తు చేసుకోవాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. ఓటు నమోదు బిఎల్ఒలకు అగ్ని పరీక్షగా మారింది. ఓ వీధిలో 20 గృహాలు ఉంటే అందులో నాలుగైదు గృహాలకు మాత్రమే నెంబర్లు ఉంటున్నాయి. ఓటు నమోదు కోసం బిఎల్ఒలు ఆ బజారులో ఏదో ఒక ఇంటి నెంబర్ పక్కన ఎ గాని బిగా నమోదు చేస్తే ఓటు కోసం దరఖాస్తు చేస్తున్నారు.

సమాచారం అందటం లేదు

- జూపల్లి శ్రీను, యర్రగొండపాలెం



యర్రగొండపాలెం పట్టణంలోని చింతపల్లివారి వీధిలో నివాసం ఉంటున్నాను. సొంతిళ్లు ఉంది. ఇంటికి నెంబర్ లేకపోవడంతో ఇబ్బందిగా మారింది. ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలన్నా సమస్యగా మారుతోంది. ఇంటి నెంబర్ లేకపోవడంతో కొన్ని ముఖ్యమైన సమాచారం అందంక నష్టపోవాల్సి వచ్చింది.

ఇంటి నెంబర్లు ఏర్పాటు చేయాలి

- షేక్ అబ్దుల్ రవూఫ్, యర్రగొండపాలెం



యర్రగొండపాలెం పంచాయితీ పరిధిలోని గృహాలకు ఇంటి నెంబర్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలంటే ఇంటి నెంబరు ఖచ్చితంగా కావాల్సి ఉంది. గంత్యరం లేక ఏదో ఒక నెంబరు వేసి దరఖాస్తు చేసుకోవాల్సి వస్తోంది. దీంతో భవిష్యత్తులో సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ప్రతి ఇంటికి నంబరు కేటాయించాలి.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 155/2024

ముడియం రవికుమార్‌రెడ్డి ..వాది

యెదరి

ముడియం సుబ్బారెడ్డి
అలియాస్ వెంకట సుబ్బారెడ్డి మరియొకరు ....ప్రతివాదులు

To

1వ ప్రతివాది చిరునామా

ముడియం సుబ్బారెడ్డి అలియాస్
వెంకట సుబ్బారెడ్డి తండ్రి వెంకట రెడ్డి,
నరవ గ్రామం, గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 24-03-2025 తేదికి వాయిదా వేసియున్నారు. కనుకతేదీ:24-03-2025 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 24-03-2025 ఇట్లు

కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

దావా సమను

మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

OS No : 8/2024

Between:-

అద్దగడ రఘుబాబు ..... వాది

V/s

మువ్వల సుబ్రమాణ్యం ......ప్రతివాది

To

మువ్వల సుబ్రమణ్యం, S/o ఆంజనేయులు
Door No : 12-31, R/o పర్చూరు
(Parchoor DMC)

పై నెంబరు దావాలోని వాది మీపై ప్రోనోటు బాకీ రాబట్టుకొను నిమిత్తం దావా దాఖలు చేయగా, మీకు ఎన్ని సార్లు దావా సమన్లు పంపిననూ జారీ కానందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము పై నెంబరు దావా మీ హాజరు నిమిత్తం ది:- 27-03-2025నకు వాయిదా అయి ఉన్నది. కావున పైన ఉదహరించిన మీరు పై కోర్టు నందు ది :27-03-2025 ఉదయం గం.10-30ని.లకు హాజరు అయి మీ వాదనను దాఖలు చేసుకొనని ఎడల మీ పరోక్షమున తీర్మానము జరుగునని ఇందుమూలంగా తెలియపరచడమైనది.

వాయిదా :-27-03-2025

ఇట్లు
కొల్లా నరేంద్ర కమార్
వాది తరుపు న్యాయవాది
పర్చూరు
Cell No : 9440638201

దావా సమన్లు

మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S No : 2/2025

బిట్వీన్:-

గొట్టిపాటి సురేష్ @ సురేష్ బాబు ... వాది

V/s

మువ్వల సుబ్రమణ్యం .... ప్రతివాది

To

మువ్వల సుబ్రమణ్యం S/o లేటు ఆంజనేయులు,
కొట్ల బజారు పర్చురు (Po) పర్చూరు (MD)
బాపట్ల (DT), A.P.

అను మీకు అనేకసార్లు మీ అడ్రస్‌కు పై దావాసమన్లు పంపిననూ చేరక తిరిగివచ్చుచున్నందున ఈ దావా సమన్లు అందించు నిమిత్తం శ్రీకోర్టు వారు ఈ పత్రిక ద్వారా ప్రకటన వేయుమని ఉత్తర్వులిచ్చియున్నందున ,పైకోర్టు లో వాయిదా ది. 25-03-2025న ఉదయం 10:30గంటలకు మిరు స్వయంగా గాని మీ వకీలు ద్వారాగాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు లేనిచో శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా:- ది : 25-03-2025
పర్చూరు
ది:-20-03-2025 ఇట్లు

యార్లగడ్డ వెంకటేశ్వరరావు
వాది తరపు న్యాయవాది
పర్చూరు (Po)
Cell : 9985534996

ADDANKI MUNICIPALITY

E - Procurement Tender Notice - 2nd Call

S. No	Tender Notice No	Name of the work	Estimate Amount (Rs.In Lakshs)
1.	75/NIT/2024-25 to 81/NIT/2024-25	Providing CC Drains and CC Roads and Dismantling of ELSR in Addanki Municipality under 15th FC Grants	53.97

Download Start Date & Time : 20/03/2025 6.00 PM
Download End Date &Time : 26/03/2025 6.00 PM
Receipts Of Bids end Date &Time : 27/03/2025 4.00 PM
PQ Stage Opening Date &Time : 27/03/2025 4.30 PM
For further details visit " WWW. eprocurement. gov.in "
Contact phone No :6303389234

Commissioner
Addanki municipality

రేపల్లె పురపాలక సంఘము
ఇ-ప్రొక్యూర్మెంట్ పార్ట్ టెండర్ నోటీసు

రేపల్లె పురపాలక సంఘములో సాధారణ నిధుల నుండి 1 వర్క్ ప్రొక్యూర్మెంట్ టెండర్ ప్లాట్ ఫమ్ పై టెండర్లు ఆహ్వానించడమైనది. సదరు టెండర్లు సంబంధించిన వివరములు www.apeprocurment.gov.in వెబ్‌సైట్ నందు చూడబడును.

ఎస్టిమేట్ విలువ	: 5.00 లక్షలు
బిడ్ డాక్యూమెంట్లు డౌన్ లోడ్ ప్రారంభం తేది	: ది.21-03-2025 సా.గం.03.00ల నుండి
బిడ్ డాక్యూమెంట్లు డౌన్ లోడ్ ముగింపు తేదీ	: ది.28-03-2025 సా.గం.03.00ల వరకు
బిడ్ దాఖలు ముగింపు తేది	: ది.28-03-2025 సా.గం 03.30ల వరకు
బిడ్ ఓపెన్ చేయు తేదీ	: ది.28-03-2025 సా.గం 03.40ల నుండి

(ఆర్.ఓ.సి.నెం.399/2024/ఇ1)

కమీషనర్
రేపల్లె పురపాలక సంఘము

సంప్రదించవలసిన చిరునామా
కమీషనర్
రేపల్లె పురపాలక సంఘము,
రేపల్లె, బాపట్ల జిల్లా,
ఆంధ్రప్రదేశ్,
సెల్ : **9849907936.**

మద్యం దుకాణం తొలగించాలని ఆందోళన

ప్రజాశక్తి-రేపల్లె

జనావాసాల మధ్య మద్యం దుకాణం తొలగించాలని రేపల్లె మండలంలోని పేటేరు మహిళలు ఆందోళనకు దిగారు. ప్రజాభిప్రాయం తీసుకోకుండా గుడి, బడి మధ్య వైన్ షాప్ ఎలా పెడతారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని పేటేరు గ్రామంలో నూతనంగా కల్లుగీత కార్మికులకు మంజూరైన మద్యం దుకాణం ఏర్పాటు విషయంపై మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామం మధ్యలో నివాస ప్రాంతాలు, కళ్యాణ మండపం ప్రక్కన మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే ప్రజలు ముఖ్యంగా మహిళలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. మద్యం దుకాణం ఏర్పాటు చేయడం వలన ప్రశాంతంగా ఉన్న కుటుంబాలు అశాంతిగా మారుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. వైన్ షాప్ ఏర్పాటుతో మందు బాబులు నివాస ప్రాంతాల మధ్య అసభ్య పదజాలం, ఇష్టానుసారంగా మాట్లాడటం, జరుగుతుందన్నారు. నివాస ప్రాంతాల మధ్య మద్యం షాపు వద్దని చెప్పినా యజమానులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వెలిబుచ్చారు. ఇక్కడ మద్యం తాగిన వారు రాత్రి సమయాల్లో గొడవలకు దిగుతున్నారని తెలిపారు. దీంతో మహిళలు, చిన్నపిల్లలు భయాందోళనలు చెందుతున్నామని ఆవేదన చెందారు. ఈ మేరకు మద్యం దుకాణాన్ని ఊరి చివరకు తరలించాలని రేపల్లె పేటేరు ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. పట్టణ సీఐ మల్లికార్జునరావు ఆందోళనకారులతో మాట్లాడి రాస్తారోకోను విరమింపజేశారు.



ఆందోళనకారులతో మాట్లాడుతున్న పోలీసులు

మెడికల్ షాపులపై మెరుపు దాడులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరంలోని పలు మెడికల్ షాపులపై డ్రగ్ కంట్రోల్, విజిలెన్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు శుక్రవారం మెరుపుదాడులు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపులపై ఏక కాలంలో దాడులు నిర్వహించాలనే ఆదేశాల మేరకు శుక్రవారం ఒంగోలు నగరంలోని మెడికల్ షాపులను జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో డ్రగ్ కంట్రోల్, విజిలెన్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఆయా మెడికల్ షాపులలో ఉన్న మందుల బ్యాచ్ నెంబర్, మాన్యుఫ్యాక్చర్ తేదీ, ఎక్స్‌పైరీ తేదీలు క్షుణ్ణంగా పరిశీలించారు. కాలం చెల్లిన మందులు ఏమైనా ఉన్నాయోమోనని పరిశీలించారు. ఆయా మెడికల్ షాపులలో క్రయ, విక్రయాల రిజిస్టర్లను క్షుణ్ణంగా తనిఖీ చేసిన అధికారులు, పనిచేస్తున్న సిబ్బంది నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డ్రగ్ కంట్రోల్ అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్త తనిఖీలలో భాగంగా ఒంగోలు నగరంలోని పలు మెడికల్ షాపులపై దాడులు నిర్వహించామని తెలియజేశారు. వివరాలను వెల్లడించకపోవటం గమనార్హం. మెడికల్ షాపులపై జరిగిన మెరుపు దాడులలో జిల్లా డ్రగ్ కంట్రోల్, విజిలెన్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు పాల్గొన్నారు.



మెడికల్ షాపులో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

బాపట్ల: రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు మత్తు మాత్రలకు బానిసలుగా మారుతున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి మెడికల్ విభాగం నుంచి విజిలెన్స్ అధికారులు, ఈగల్ టీం, స్థానిక పోలీసులు కలిసి శుక్రవారం రాత్రి వరకు బాపట్లలో మెడికల్ షాపుల్లో తనిఖీ చేశారు. ఇటీవల బాపట్ల నియోజకవర్గంలో సుమారు 1600 మత్తు టాబ్లెట్లను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు స్వాధీనం చేసుకొని ఓ మహిళపై కేసు నమోదు చేశారు. పట్టణంలో జమ్ములపాలెం ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో కొందరు విద్యార్థులు మత్తు ఇంజక్షన్లు తీసుకుంటూ మత్తుకు బానిసలు అవుతున్నారన్న విషయం తెలుసుకున్న పోలీసులు బ్రిడ్జికి ఇరువైపులా ఫ్లాట్ లైట్లు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలోనే బాపట్లకు నేడు డ్రగ్ కంట్రోల్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఈగల్ టీం, సివిల్ పోలీసులు కలసి బాపట్లలో మెడికల్ షాపులపై తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన వైద్యుడి చీటీ లేకుండా ఏ విధమైన ఇంగ్లీషు మాత్రలు మందులు విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తప్పవంటూ మెడికల్ షాప్ యజమానులకు హెచ్చరించారు. నాలుగు బృందాలు ఉదయం నుంచి అనేక మెడికల్ షాపుల్లో నిశితంగా తనిఖీలు చేపడుతున్నట్లు ఈగల్ అధికారులు తెలియజేశారు. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.



రికార్డులు పరిశీలిస్తున్న ఎస్‌పి

పోలీస్ స్టేషన్‌లో ఎస్‌పి తనిఖీ

ప్రజాశక్తి-ముండ్లమూరు

ముండ్లమూరు పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఎ. దామోదర్ శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్లోని పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ నేర నియంత్రణ, అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాల కట్టడికి గట్టి చర్యలు తీసుకోవాలని సిబ్బందిని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పనితీరును, పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని, గదులను, రిసెప్షన్ కౌంటర్, మహిళా సహాయక కేంద్రం, స్టేషన్ పరిసరాలను మరియు పాత పోలీస్ స్టేషన్లను పరిశీలించారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి ముండ్లమూరు

ముండ్లమూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2025-26 విద్యాసంవత్సరానికి 6వ తరగతి, ఇంటర్ ఎం.పి.సిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఏ.సునీత తెలిపారు. సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఈ నెల 22 నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. 7, 8, 9, 10, 12 తరగతులలో మిగిలిన సీట్ల భర్తీకి బాలికల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు.

కూలీ ఇప్పించాలని లేబర్ కమిషనర్‌కు వినతి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

పచ్చాకు (పొగాకు) పని చేయించుకుని కూలీ డబ్బులు ఎగవేసిన ఇద్దరు వ్యక్తులపై అసిస్టెంట్ లేబర్ కమిషనర్-1కు బాధిత కూలీలు ఫిర్యాదు చేశారు. కూలీల ప్రతినిధి గంగవరపు మార్కు బాబు ఆధ్వర్యంలో శుక్రవారం డీసీఎల్ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్-1కు ఫిర్యాదు చేశారు. బాధితుల కథనం ప్రకారం.. ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన చెరువుకొమ్ముపాలెం, జాల్లపాలెం, అన్నవరం, సంతమాగులూరు, గడియపూడికి చెందిన 24 మంది కూలీలు గత ఏడాది జులై 22న మద్దిపాడు మండలం నాగన్నపాలెంకు చెందిన కాకర్ల వెంకట సురేష్‌కు సంబంధించిన ఐదు బ్యారెన్లు, అడ్డాల సుబ్బారావుకు చెందిన మూడు బ్యారెన్లలో పొగాకు కొట్టుడు, కాలుపు పనికి గాలి పునరుద్ధాన్ మేస్త్రితో ఒప్పందం కుదుర్చుకున్నారు. మధ్య అడ్డాల సుబ్బారావు మృతి చెందాడు. ఆయన సోదరుడు హనుమయ్య పనులు పూర్తి చేశారు. ఒప్పందం ప్రకారం కాకర్ల వెంకట సురేష్ రూ.12,10,625, అడ్డాల హనుమయ్యకు రూ.6,64,375 మొత్తం కలిపి రూ.18.75 లక్షలు కూలీలకు చెల్లించాల్సి ఉంది. కూలి డబ్బుల కోసం సురేష్‌ను సంప్రదించగా మరో 10 ఎకరాలలో పొగాకు కొట్టుడు పని చేయాలని అప్పటివరకు డబ్బు చెల్లించేది లేదని చెప్పాడు. ఈ క్రమంలో కూలీలు డబ్బుల కోసం అనేక సార్లు రైతులను సంప్రదించారు. కూలీ డబ్బులు చెల్లించకపోగా తమను బెదిరిస్తున్నట్లు బాధిత కూలీలు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారులు స్పందించి తమ కూలి డబ్బులు చెల్లించాలని వారు విజ్ఞప్తి చేశారు.

పి4 సర్వేపై అవగాహన

ప్రజాశక్తి-రేపల్లె: రేపల్లె పట్టణంలోని ఒకటో వార్డులోని సచివాలయం పరిధిలో పి4 విధివిధానాలపై వార్డు ప్రజలకు రేపల్లె మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 30వ తేదీ ఉగాది రోజు నుంచి ప్రారంభిస్తున్న పి4 విధివిధానాలపై శుక్ర, శని, సోమ వారాలలో ఆయా వార్డులలో వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం ఒకటి నుంచి నాలుగు సచివాలయాల్లో వార్డు సభలు నిర్వహించారు. 22వ తేదీ శనివారం ఐదు నుంచి 8 సచివాలయాల పరిధిలో 24వ తేదీ 9 నుంచి 14 వార్డు సచివాలయాల పరిధిలో వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ రోశయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ రోహిణి, టిడిపి నాయకులు డి.రమేష్, మాజీ కౌన్సిలర్ ఆలూరు డానియల్, సురేష్, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ప్రజాశక్తి-రేపల్లె: భారతీయ రిజర్వ్ బ్యాంకు, అవార్డు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ సిహెచ్ నాగలక్ష్మి, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ప్రభు కిరణ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇసుకపల్లి మేనేజర్ రాము, సిజిజిబి బ్యాంకు మేనేజర్ రమేష్ రెడ్డి, డిఆర్‌డిఎ సిసి పూర్ణచందు, రిసోర్స్ పర్సన్స్ జానకిరామ్ పాల్గొన్నారు. బ్యాంకు మేనేజర్లు మాట్లాడుతూ ఖాతాదారులందరూ తప్పనిసరిగా నామినీ పేరును నమోదు చేసుకోవాలన్నారు. బ్యాంకు ఖాతాను సక్రమంగా వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో లోన్ రీపేమెంట్ గురించి కళాకారులు వీధి నాటిక ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అవార్డు సంస్థ ప్రతినిధులు కె.జయరాం, బి.పీటర్, నాగమణి, రైతులు, గ్రూప్ మహిళలు, యువకులు పాల్గొన్నారు.

ఉరేసుకొని గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-సింగరాయకొండ



వేలాడుతున్న మృతదేహం

కరెంటు స్తంభానికి ఉరి వేసుకుని గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సింగరాయకొండలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మూలగుంటపాడు గ్రామపంచాయతీ పరిధిలోని పాత కలికివాయి రోడ్డులో ఉన్న కరెంటు స్తంభానికి సుమారు 35 సంవత్సరాలు వయసు కలిగిన వ్యక్తి ఉరి వేసుకున్నారని పోలీసులకు స్థానికులు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోలీసులు పరిసర ప్రాంతాల్లో విచారించగా మృతుడి వివరాలు తెలియలేదు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు.



గాయపడిన విద్యార్థులు

స్కూలు బస్సును ఢీకొన్న లారీ

ఏడుగురు విద్యార్థులకు గాయాలు

ప్రజాశక్తి-అద్దంకి

ప్రైవేటు స్కూలు బస్సును వెనుక నుంచి వస్తున్న లారీ ఢీకొన్న ప్రమాదంలో ఏడుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని గోపాలపురం వద్ద నామ్ రహదారిలో శుక్రవారం ఉదయం జరిగింది. వివరాల్లోకి వెళితే.. అద్దంకి పట్టణం విద్యానగర్‌లో గ్రావిటీ స్కూలు బస్సు బల్లికురవ మండలం గొర్రెపాడు నుంచి అద్దంకికి విద్యార్థులను ఎక్కించుకున్న వస్తోంది. ఈ క్రమంలో గోపాలపురంలో విద్యార్థి కోసం రోడ్డుపై బస్సును నిలిపి విద్యార్థిని ఎక్కించుకునే క్రమంలో వెనుక నుంచి వస్తున్న లారీ స్కూల్ బస్సును బలంగా ఢీకొట్టింది. దీంతో బస్సులోని విద్యార్థులకు గాయాలయ్యాయి. ఆ సమయంలో బస్సులో 25 మంది విద్యార్థులు ఉన్నారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన విద్యార్థులను చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. లారీ, బస్సును సీజ్ చేసి అద్దంకి ఆర్టీసీ డిపో గ్యారేజీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.



కవాతును వీక్షిస్తున్న ఎస్‌పి తుషార్ డూడి

అంకిత భావంతో విధులు నిర్వహించాలి

ఎస్‌పి తుషార్ డూడి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పోలీస్ సిబ్బంది అంకిత భావంతో విధులు నిర్వహించాలని ఎస్‌పి తుషార్ డూడి తెలిపారు. బాపట్ల జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం పోలీస్ సిబ్బంది నిర్వహించిన కవాతును ఎస్‌పి వీక్షించారు. అనంతరం పోలీస్ సిబ్బందికి శాఖాపరంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ పోలీస్ శాఖ నిర్వహించే విధులలో ప్రిజనర్ ఎస్కార్ట్ విధులు కీలకమైనవన్నారు. ఎస్కార్ట్ విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్‌డిఎస్‌పి విజయసారధి, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గుంతల రోడ్డుతో అవస్థలు పడుతున్నాం..

ప్రజాచైతన్య యాత్రలో అక్కిరెడ్డిపాలెం గ్రామస్థుల ఆవేదన

ప్రజాశక్తి-భట్టిప్రోలు

గుంతల రోడ్డుతో అవస్థలు పడుతున్నామని అక్కివారిపాలెం గ్రామస్థులు వాపోయారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు సిపిఎం బృందం అక్కివారిపాలెం, పెదపులివర్రు గ్రామాలలో పర్యటించింది. భట్టిప్రోలు నుండి పెదపులివర్రు వయా అక్కివారిపాలెం ఆర్ అండ్‌బి రహదారి లంక గ్రామాల నుంచి ప్రజలు రాకపోకలకు ఉపయోగిస్తున్నారు. గత ప్రభుత్వ పాలనలో ఎన్నికలకు ముందు రోడ్డు తవ్వి వదిలేయడంతో గుంటలు ఏర్పడి ఆ ఇబ్బందులు పడుతున్నామని అక్కివారిపాలెం గ్రామస్తులు వాపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రోడ్లు వేస్తాం అని చెబుతున్నారే గాని ఈ రోడ్డుకి మోక్షం కలగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు మారిపోయి డయేరియాతో ఇబ్బంది పడ్డామని, ప్రస్తుతం బయట మంచి నీళ్లను కొనుక్కుని తెచ్చుకుంటున్న పరిస్థితి ఏర్పడిందన్నారు.



గుంటల రహదారిని చూపుతున్న గ్రామస్తులు



కాలువను పరిశీలిస్తున్న సిపిఎం నేతలు

గ్రామానికి దూరంగా ఇళ్ల స్థలాలు ఇచ్చారనీ ఊరికి దగ్గరలో ఇళ్ల స్థలం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జి.సుధాకర్, భట్టిప్రోలు మండల కమిటీ సభ్యులు మురుగుడు సత్యనారాయణ, గోళ్ళ నాగరాజు, పి.మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

దోమలతో బతకలేకున్నాం..

పంగులూరు: కాలనీలో కొన్నిచోట్ల సైడ్ కాలువలు లేవు.. సైడ్ కాలంలో ఉన్నచోట మురుగు నిల్వ ఉండి దోమలకు ఆవాసంగా మారాయి. దీంతో పగలు, రాత్రి అని తేడా లేకుండా దోమలు విపరీతంగా కుడుతున్నాయని పంగులూరు మండల బైటమంజులూరు దళిత కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం రాత్రి దళిత కాలనీలో ప్రజాచైతన్య యాత్రలో భాగంగా సీపీఎం నాయకులు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా దళితులు మాట్లాడుతూ, కొన్ని సంవత్సరాల తరబడి మురుగును తీయకపోవడం వలన దోమలు పెరిగిపోయాయన్నారు. వీటివల్ల చిన్న పిల్లలకు, వృద్ధులకు అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. కాలనీలో కరెంటు స్తంభాలకు కరెంటు తీగలు చాలా సంవత్సరాల క్రితం వేసినవి కావడంతో అప్పుడప్పుడు తీగలు తెగి కింద పడుతున్నాయని, కాలనీ ప్రజలు భయాందోళన చెందుతున్నారని తెలిపారు. ప్రవేట్ ఫైనాన్స్ సంస్థల ఆగడాలు కాలనీలో ఎక్కువయ్యాయన్నారు. ఇటీవల దళిత కాలనీలోని ఒక వ్యక్తి రెండు కిస్తీలు కట్టలేదని, అతని చేతిలో ఉన్న సెల్‌ఫోన్ కూడా తీసుకుని వెళ్లారని చెప్పారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తలపనేని రామారావు మాట్లాడుతూ, అధికార పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వలన పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని కోరారు. అధికారులు కూడా పేదల సమస్యలపై తక్షణమే స్పందించాలని, కాలనీలో ఉన్న డ్రైనేజీ, దోమలు, కుక్కలు, సమస్యను పరిష్కరించాలని, కరెంటు తీగలు తెగటం కూడా అరుదుగా జరుగుతుందని దీన్ని కూడా పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పూసపాటి సుబ్బరాజు, సరికొండ రామచంద్రరాజు, సరికొండ లక్ష్మణ్ రాజు, కయ్యాల ఇశ్రాయేలు, సంధి పాగు ఆదామ్, కంకి పున్నయ్య, తాతపూడి పూర్ణచంద్రరావు, తాళ్లూరి విజయమ్మ, యెహెూషువ, వినోద్ కుమార్, తాతపూడి గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సూరగాని లక్ష్మి

పత్రికా రంగంలో 'ప్రజాశక్తి' ప్రత్యేకం

బీసీ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూరగాని లక్ష్మి

పజాశక్తి-చీరాల

పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యలపై నిరంతరం వార్తలను సేకరించి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటిని పరిష్కరించే దిశగా ప్రజాశక్తి కృషి చేస్తూ పత్రికా రంగంలో ప్రజాశక్తి ప్రత్యేకత చాటుకుంటుందని బీసీ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మరియు ఐదో వార్డు కౌన్సిలర్ సూరగాని లక్ష్మి నరసింహారావు దంపతులు అన్నారు. శుక్రవారం వేటపాలెం మండలం రామాపురంలోని స్థానిక పామ్ కోస్ట్ బీచ్ రిసార్ట్స్‌లో జరిగిన ప్రజాశక్తి జిల్లా విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రధానంగా గుర్తించి వారి ఇబ్బందులపై వాస్తవాలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించడంలో ప్రజాశక్తి ఎంతో కీలక పాత్ర పోషిస్తుంది అన్నారు. ప్రజలు ప్రధానంగా ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలలో పారిశుధ్యం, మురుగునీటి పారుదల, డ్రైనేజీ నిర్మాణాలతోపాటు ప్రధానంగా దోమల బెడద విపరీతంగా ఉందన్నారు. కావున పట్టణ రూరల్ ప్రాంతాల ప్రజల పడుతున్న ఇబ్బందులను కథనాల రూపంలో ప్రచురించి ప్రజలకు ప్రజాశక్తి మరింత చేరువగా ఉండాలని ఆకాంక్షించారు. వేసవి రీత్యా తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా బాధితుల పక్షంగా ఉంటూ వారి సమస్యలపై అక్షర రూపంతో పోరాడే ప్రజాశక్తి పత్రికకు ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు, ప్రజల ఆదర అభిమానాన్ని ప్రజాశక్తి పొందిందన్నారు. జిల్లా రిపోర్టర్ జేపి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జిఎంలు తిరుపాల్ రెడ్డి, ఎం ఎల్ వి ప్రసాద్, సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య, బ్యూరో ఇన్‌ఛార్జి ఎస్ వి బ్రహ్మం, డెస్క్ ఇంచార్జి తారక రామారావు, జిల్లా కన్వీనర్ రమేష్, ఇన్‌ఛార్జి వివేకానంద, డివిజన్ కో ఆర్డినేటర్ సురేష్, చీరాల విలేకరి మణికుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ విధానాలతో..

పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకం

రాష్ట్ర యుటిఎఫ్ అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-బాపట్ల

ప్రభుత్వ విధానాలతో పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని రాష్ట్ర యుటిఎఫ్ అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం బాపట్ల యుటిఎఫ్ కార్యాలయంలో జరిగిన జిల్లా యుటిఎఫ్ కమిటీ సమావేశానికి రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జడ వినయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాల రోల్‌తో సంబంధం లేకుండా ప్రతి పంచాయతీకి ఒక మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 13 వేల ఆదర్శ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నదని, ప్రాథమికోన్నత పాఠశాలను మూసివేస్తుందని దీని వల్ల బాలికలు తమ చదువును మధ్యలోనే ఆగిపోయే పరిస్థితి ఉందని దీంతో బడి బయట పిల్లల సంఖ్య పెరుగుతుందన్నారు. బదిలీలు, పదోన్నతులు సీనియార్టీ జాబితాలో వస్తున్న తప్పులను సరిచేయాలన్నారు. ఆర్థిక బకాయిలు సాధించుటలో యుటిఎఫ్, జేఏసీ, ఫ్యాప్టో తలపెట్టిన పోరాటాలలో ఉపాధ్యాయులందరూ పాల్గొని జయప్రదం చేయాలి అన్నారు. తొలుత యుటిఎఫ్ వ్యవస్థాపక కార్యదర్శి అప్పారి వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు, సహాధ్యక్షులు బండి బిక్షాలు బాబు, హరిప్రియ, కోశాధికారి ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్స్, ఆడిట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

సిఐఎస్ఎఫ్ ర్యాలీకి ఘన స్వాగతం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

యువత మాదకద్రవ్యాలకి దూరంగా ఉండాలి అనే నినాదాలతో ప్రజలను చైతన్య పరుస్తూ కలకత్తా నుంచి కన్యాకుమారి వరకు జరుగుతున్న సిఐఎస్ఎఫ్ విశాఖపట్నం సిబ్బంది నిర్వహిస్తున్న సైకిల్ ర్యాలీ శుక్రవారం బాపట్ల జిల్లాలో ప్రవేశించింది. జాతీయ రహదారి 216 మార్గంలో పెనుమూడి వారధి నుంచి చీరాల వరకు సాగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ సిబ్బంది వారిని సాదరంగా ఆహ్వానించి దారి పొడవునా తగిన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా బాపట్ల డి.ఎస్.పి రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న సిఐఎస్ఎఫ్ సిబ్బందికి ఘన స్వాగతం పలికి, తగిన ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. మార్చి 10న సిఐఎస్ఎఫ్ రైసింగ్ డేని పురస్కరించుకొని సముద్రతీర ప్రాంతమైన కలకత్తా నుంచి కన్యాకుమారి వరకు తీర ప్రాంత భద్రత, భేటీ బచావో బేటి పడావో, ఫిట్ ఇండియా, శుభ్రత పరిశుభ్రత, యువత మాదకద్రవ్యాలకి దూరంగా ఉండాలి అనే ఈ ఐదు నినాదాలతో వారు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈ రోజున జిల్లాలో ప్రవేశించడం జరిగిందన్నారు. వీరు చేస్తున్న ఈ మంచి కార్యక్రమానికి మద్దతుగా జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని చెప్పారు. విశాఖపట్నంలోని హెచ్‌పీసీఎల్ విఆర్ వైజాగ్ కమాండెంట్ హర్షిత్ ద్రైవానంద్ మాట్లాడుతూ ప్రతిరోజు 150 కిలోమీటర్ల వరకు సైకిల్ ర్యాలీ చేస్తున్నామని మొత్తం 85 మంది సభ్యులలో 8 మంది మహిళలు కూడా ఉన్నారని ఈరోజు బాపట్ల జిల్లాలో దారి పొడవునా ప్రజలు కూడా సాదరంగా ఆహ్వానం పలికారని పోలీస్ సిబ్బందికి కావాల్సిన ఏర్పాటు చేశారన్నారు. మేము చేస్తున్న కార్యక్రమంలో ప్రోత్సాహం అందించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ గంగాధర్ గౌడ్, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బాపట్ల జిల్లాలోకి ప్రవేశించిన సిఐఎస్ఎఫ్ సైకిల్ ర్యాలీ

క్రీడా పోటీల్లో ఎమ్మెల్యే కొండయ్యకు ట్రోఫీ

ప్రజాశక్తి-చీరాల

ఏపి లెజిస్లేటివ్స్ స్పోర్ట్స్ మీట్-2025 సందర్భంగా జరిగిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల షార్ట్ పుట్ పోటీలో చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య షార్ట్ పోటీలలో విజయం సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం అమరావతిలో బహుమతుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు చేతుల మీదుగా ఎమ్మెల్యే మాలకొండయ్య ట్రోఫీ అందుకున్నారు. ఏపి లెజిస్లేటివ్స్ స్పోర్ట్స్ మీట్ షార్ట్ పుట్ పోటీలో బహుమతి సాధించిన ఆయనకు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఆత్మీయులు శుభాకాంక్షలు తెలిపారు.



ట్రోఫీ అందుకుంటున్న ఎమ్మెల్యే కొండయ్య

కారుణ్య నియామకంలో ఉద్యోగం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

చీరాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ 2020 సెప్టెంబర్ 9న కోవిడ్‌తో మరణించిన జెఎస్ఎస్ రత్నకుమార్ రావు (హెచ్‌సి 266) కుమారుడు యశ్వంత్‌కి కారుణ్య నియామకంలో బాపట్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం కల్పిస్తూ నియామకపత్రాన్ని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ హెడ్ కానిస్టేబుల్‌గా సుదీర్ఘ కాలంగా అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ కోవిడ్‌తో మరణించడం బాధాకరమన్నారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను కలవవచ్చన్నారు. పోలీసు శాఖ వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. క్రమశిక్షణ, అంకితభావంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఒ ఏఒ రామ్మోహన్ రావు, సిబ్బంది రవికిరణ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



నియామకపత్రం అందజేస్తున్న ఎస్పి

శనగల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి-కారంచేడు

కారంచేడు మండలంలోని దగ్గుబాడు, నాయుడువారిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో శనగ కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు. బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా వ్యవసాయ అధికారి వై.రామకృష్ణ అదేశాలతో మార్క్‌ఫెడ్ ద్వారా శనగ పంట కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు కారంచేడు ఏవో కె.సుధీర్ బాబు తెలిపారు. శనగప పంటకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరగా క్వింటాల్‌కు రూ.5,650గా నిర్ణయించినట్లు తెలిపారు. శనగ రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాథమిక సహకార సంఘాల సీఈవోలు, స్థానిక నాయకులు నాయకులు షేక్ ఖాసీం, రైతులు పాల్గొన్నారు.

హైరిస్క్ గర్భిణులకు వైద్యసేవలు అందించండి

డాక్టర్ టి.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

హైరిస్క్ గర్భిణులను గుర్తించి వారికి వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు ఎఎన్ఎం, సిహెచ్ఒలను ఆదేశించారు. డిఎం,హెచ్ఒ ఛాంబర్‌లో మాతృ మరణాలపై శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎం,హెచ్ఒ మాట్లాడుతూ ఎఎన్ఎంలు, సిహెచ్ఒలు ప్రమాద సంకేతాలు ఉన్న గర్భిణులు అనీమియా , అధిక రక్తపోటు, మధుమేహం , ఎపిలెప్సీ, ప్రసవ పూర్వ రక్తస్రావంతో బాధపడుతున్న వారిని గుర్తించాలన్నారు. వారికి వైద్య సేవలు అందించటం ద్వారా మాత మరణాలు నివారించవచ్చని తెలిపారు. . ఎఫ్‌డిఎఫ్ కార్యక్రమంలో ప్రతి గర్భిణీకి నెలకు 2 సార్లు ఇసిజి పరీక్షలు చేయాలన్నారు. జిల్లా పరిధిలో మాతృ మరణాలకు కారకులైన సిబ్బందిపై తగిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గర్భిణుల వివరాలను సకాలములో ఎంసిపి కార్డు, ఆర్‌సిహెచ్ రిజిస్టర్, పోర్టల్‌లో, ఆభా డిజిటల్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. గుర్తించిన ప్రమాద సంకేతాలు ఉన్న గర్భిణుల వివరాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని పర్యవేక్షకులకు కేటాయించాలన్నారు. వారు ప్రసవించే వరకు వైద్యసేవలు అందించటం ద్వారా మాత మరణాలు నివారించవచ్చునని తెలీఇపారు. ఐఎంఎ పరిధిలోని ప్రైవేట్ ఆసుపత్రుల యాజ మాన్యాలు జనన, మరణ, సంక్రమణ, అసంక్రమణ వ్యాధుల నివేదికలను డిఎం,హెచ్ఒ కార్యాలయానికి పంపి సహకరించాలని కోరారు. ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి గర్భకోశ వ్యాధుల నివారణ వైద్య నిపుణుల డాక్టర్ సంధ్యా రాణి మాట్లాడుతూ ప్రమాద సంకేతాలు ఉన్న గర్భిణులకు 7వ నెల నుంచి రక్త పరీక్షలు చేయడం ద్వారా మాతృ మరణాలు నివారించవచ్చున్నారు. జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయ కర్త డాక్టర్ సూరిబాబు మాట్లాడుతూ సామాజిక ఆరోగ్య కేంద్రం, ఏరియా ఆసుపత్రి లేదా ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి గర్భిణులను పంపితే అన్ని సేవలు సకాలంలో అందించటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సమావేశంలో ఐఎంఎ, ఫోగ్సి ప్రతినిధులు డాక్టర్ జాలాది మణిబాబు , డాక్టర్ కమల, డిఐఒ డాక్టర్ పి.పద్మజ, డాక్టర్ అనంత కుమారి, డాక్టర్ చలపతి, డాక్టర్ శిరీషప్రియదర్శిని, డిపిహెచ్ఎన్ఒ సుగుణమ్మ, మాస్ మీడియా అధికారి డి.శ్రీనివాసులు, మాస్ మీడియాధికారి, అర్ధవీడు ప్రాదమిక ఆరోగ్య వైద్య అధికారి డాక్టర్ జవహర్ కుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డాక్టర్ వెంకటేశ్వర్లు

బ్యాంకు ఉద్యోగుల సమ్మె వాయిదా

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

బ్యాంకుల్లో అన్ని క్యాడర్ల ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, వారానికి ఐదు రోజులు పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24,25 తేదీల్లో దేశవ్యాప్తంగా తలపెట్టిన సమ్మెను వాయిదా వేసినట్లు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ నాయకులు తెలిపారు. కర్నూల్ రోడ్ లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయం వద్ద యూనియన్ కన్వీనర్ రాజీవ్ రతన్ దేవ్, నాయకులు సిహెచ్. శ్రీనివాసరావు, వి.శ్రీనివాసరావు, ఉమాశంకర్, పసుమర్తి సుబ్బారావు శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఢిల్లీలో ఆర్థిక మంత్రిత్వ మంత్రిత్వ శాఖ, ఫైనాన్స్ సెక్రటరీతో యుఎఫ్ బియు నేతలు జరిపిన చర్చల్లో వారంలో ఐదు రోజుల పని అమలుకు అంగీకారం తెలిపినట్లు తెలిపారు. మిగిలిన సమస్యలపై మంత్రిత్వ శాఖ హామీ ఇచ్చిందన్నారు. దీంతో యుఎఫ్‌బియు జాతీయ నాయకుల సూచనల మేరకు ఈ నెల 24,25 తేదీల్లో నిర్వహించనున్న సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు వారు ప్రకటించారు. బ్యాంకుల్లో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని, అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, దేశవ్యాప్తంగా ఉద్యోగ విమరణ చేసిన రెండు లక్షల మంది ఉద్యోగుల స్థానంలో రెగ్యులర్ ఉద్యోగుల నియామకం తదితర సమస్యల విషయంలో మంత్రిత్వ శాఖ హామీ మేరకు నెల రోజుల పాటు వేచి చూస్తామని వారు పేర్కొన్నారు. తమ న్యాయమైన సమస్య పరిష్కారానికి ఇచ్చిన గడువులోపు పరిష్కరించని పక్షంలో తిరిగి సమ్మె కొనసాగించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈనెల ఏడు నుంచి వివిధ రూపాల్లో చేపట్టిన ఆందోళన కార్యక్రమాలు జయప్రదం చేసిన బ్యాంకు ఉద్యోగులు, ఖాతాదారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు యూనియన్ నేతలు వెంకటరెడ్డి, శ్రీధర్, బ్రహ్మయ్య, సుధాకర్ రావు, ఎస్‌కె. హసన్, బ్రహ్మనాయుడు, ఏడుకొండలు, సందీప, సిఐటియు నాయకుడు దామా శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

నేడు కండే ఝాన్సీరాణి సంస్మరణ సభ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్, డిసిసి బ్యాంక్సు ఎస్‌సి, ఎస్‌టి డైరెక్టర్స్ ఫోరం పూర్వ కన్వీనర్ కండే శ్రీనివాసులు సతీమణి ఝాన్సీరాణి సంస్మరణ సభ శనివారం త్రోవగుంటలో జరగనుంది. ఝాన్సీరాణి ఈనెల 12న అకాల మరణం చెందారు. వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కండే శ్రీనివాసులు, కుటుంబ సభ్యులను ప్రజాప్రతినిధులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. త్రోవగుంటలోని కండే శ్రీనివాసులు నివాసం వద్ద నిర్వహిస్తున్న సంస్మరణ సభలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖమంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, కూటమికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని నివాళు లర్పించనున్నారు.


ఝాన్సీరాణి(ఫైల్)

మంచినీటి పథకాలలో క్లోరినేషన్ చేయాలి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా గ్రామాలలోని రక్షిత మంచినీటి సరఫరా పథకాల నిర్వహణ సమర్ధవంతంగా జరిగేలా ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు చర్యలు చేపట్టేలా చూడాలని కలెక్టర్‌ను సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి.వీరభద్రాచారి కోరారు. సంఘం కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సిపిడబ్ల్యు పథకాల నిర్వహణ అత్యంత నిర్లక్ష్యంగా ఉందన్నారు. గుండ్లకమ్మ రిజర్వాయర్ ద్వారా సరఫరా అవుతున్న సిపిడబ్ల్యు పథకం ద్వారా విడుదలవుతున్న మంచినీరు ఫిల్టరేషన్ లేక రంగు మారిన నీరు వస్తున్నట్లు తెలిపారు. దీంతో ప్రజలు భయాం దోళనలకు గురవుతున్నారన్నారు.తక్షణమే గ్రామీణ మంచినీటి సరఫరా ఇంజినీరింగ్ అధికారులు క్లోరినేషన్ చర్యలు చేపట్టి ప్రజలకు రక్షిత మంచినీటి సరఫరా చేయాలని కోరారు. వేసవి మంచినీటి ఎద్దడి నివారణకు అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు రామ సుబ్బారెడ్డి, రాఘవయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో

బహుళ ప్రయోజనాలు

ఆంధ్రకేసరి యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ మూర్తి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

సాంకేతిక వ్యవస్థ అభివద్ధి చెందుతున్న దశలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) ద్వారా బహుళ ప్రయోజనాలు పొందవచ్చని, ప్రతి ఒక్కరూ ఈ టెక్నాలజీ అందిపుచ్చుకుని ప్రయోజనం పొందాలని ఆంధ్రకేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డివిఆర్.మూర్తి తెలిపారు. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ ఇట్స్ అప్లికేషన్స్' అనే అంశం శుక్రవారం అతిథి ఉపన్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ సమాజం యావత్తూ కంప్యూటర్ యుగంలో పయనిస్తుందన్నారు. ఎఐ టెక్నాలజీ ఎంతగానో ప్రాధాన్యతను సంతరించుకుందన్నారు.ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగం వేగంగా అభివద్ధి చెందుతున్నట్లు తెలిపారు. ఎకెయు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు మాట్లాడుతూ నేటి కాలంలో ఎఐని గణనీయంగా అభివద్ధి పరిచేందుకు కళాశాల విద్య నుంచి విశ్వ విద్యాలయ స్థాయి వరకూ అన్ని వ్యవస్థలలో ప్రత్యేకంగా కోర్సులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అన్ని రంగాలలో ఎఐ పరిజ్ఞానాన్ని వినియోగించుకునేందుకు విద్యా వంతులు, మేధావులు కషి చేస్తున్నట్లు తెలిపారు. విదేశీ అతిథి ఉపన్యాసకుడు, సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఎం. కిరణ్ బాబు మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది విద్యా,వైద్య, వ్యాపార, ఉపాధి రంగాల్లో ఎంతగానో అభివద్ధి చెందుతుందన్నారు. అనంతరం విదేశీ అతిథి ఉపన్యాసకుడు ఎం.కిరణ్ బాబును సత్కరించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ విభాగం సహాయ ఆచార్యులు కోలా సాయి బాబు, వై.సురేంద్ర, ఆంధ్రకేసరి యూనివర్సిటీ బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


కిరణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న వైస్ చాన్సలర్ తదితరులు

కవులు సమాజ పురోగతికి దోహదపడాలి

ప్రపంచ కవిత దినోత్సవ వేడుకల్లో వక్తలు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

కవులు సమాజ పురోగతి కి దోహదపడాలని, అందుకోసం కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని రచనలు చేయాలని నరసం గౌరవాధ్యక్షులు తేళ్ల అరుణ పేర్కొన్నారు. నరసం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం) మరియు కళామిత్రమండలి (తెలుగు లోగిలి) సంస్థల సంయుక్త నిర్వహణలో స్థానిక జిల్లా గ్రంథాలయంలో 'ప్రపంచ కవితా దినోత్సవ వేడుకలు' శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ రచయితలు సమాజమార్పుకు దోహద పడే రచనలు చేయాలన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి మాట్లాడుతూ సామాజిక రుగ్మతలతో బాధపడుతున్న వారిని సరైన దిశకు మళ్ళించి దిశానిర్దేశం చేసేలా కవిత్వం ఉండాలన్నారు. నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షుడు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ మాట్లాడుతూ కవిత్వం, సాహిత్యం ఎప్పుడూ సమాజ శ్రేయస్సునే కోరుకుంటుందన్నారు. అందుకే తాము సాహిత్య మార్గాన్ని ఎంచుకున్నామని తెలిపారు. అనంతరం కళామిత్రమండలి సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ నూనె అంకమ్మరావు నేతృత్వంలో కవి సమ్మేళనం నిర్వహించారు. అనంతరం పోతుల పెదవీరనారాయణ, కుప్రా ప్రసాద్ బాబు, ఓరుగంటి ప్రసాద్, డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు,మిడసల మల్లికార్జునరావు, బీరం అరుణ మాట్లాడారు. కవిసమ్మేళనంలో పాల్గొన్న కవులు, కవయిత్రులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ విశ్రాంత అధికారి సత్యనారాయణ ఎం.సూర్యకుమారి, పి.రాజ్యలక్ష్మి డాక్టర్ మున్నంగి రాజకుమారి,డాక్టర్ ఉదయ జానకి , రామచంద్రుని లక్ష్మీ , పరాంకుశం కష్ణవేణి , బండారు సునీత, జి.పద్మజ, ఎన్. నరసమ్మ, రత్నం , పిన్ని వెంకటేశ్వర్లు , నిమ్మల వెంకయ్య,గుండ్లపల్లి రాజేంద్ర ప్రసాద్ ,కెఎస్‌వి. ప్రసాద్ ,చుండూరి శ్రీనివాసరావు ,పాలూరిశివ ప్రసాద్ ,జివి.శేషగిరిరావు ,ఇనకొల్లు మస్తానయ్య ,పిల్లి హజరత్తయ్య, నర్సింగోలు శ్రీనివాస ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


ప్రపంచ కవితా దినోత్సవంలో పాల్గొన్న కవులు



తిరునాళ్లలో పాల్గొన్న బూచేపల్లి వెంకాయమ్మ

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-దర్శి

స్థానిక ప్రసన్నాంజనేయస్వామి తిరునాళ్ళ సందర్భంగా ఆంజనేయస్వామి గుడిలో పూజలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొన్నారు. అనంతరం వైస్ ఎంపిపి సోము దుర్గారెడ్డి ఏర్పాటు చేసిన మజ్జిగ కేంద్రాన్ని, వైసిపి పట్టణ అధ్యక్షులు ముత్తినీడి సాంబ భక్తులకు ఏర్పాటు చేసిన పులిహోర పంపిణీలో పాల్గొన్నారు.



ఎడ్ల పందేలను పారంభిస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

ఎడ్ల పందేలు ప్రారంభం

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలోని గార్లదిన్నె పంచాయితీ వెలుగొండ శ్రీవెంకటేశ్వరస్వామి తిరుణాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ఎడ్ల పందాల (పాల పండ్ల సైజు) పోటీలను మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ పోటీలు శుక్ర, శని రెండు రోజులు జరగనున్నాయి. 18జతల ఎడ్లు పోటీలకు వచ్చాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ వెలుగొండ శ్రీ వెంకటేశ్వరస్వామి సన్నిధిలో ప్రతి ఏటా ఎడ్ల పందాలను ప్రారంభించడం ఇక్కడ ఆనవాయితీ అన్నారు. పోటీలను నిర్వహించడం ఎంతో సాహసోపేతమైన విషయం అన్నారు. పోటీలను తిలకించేందుకు వేలాదిగా తరలివచ్చిన అశేష ప్రజానీకానికి అసౌకర్యం కలగకుండా ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, పోలీస్ సిబ్బంది పర్యవేక్షణ నిత్యం ఉండాలన్నారు. ఎమ్మెల్యేకు ఆలయ ప్రధాన అర్చకులు శాలువుతో సన్మానించారు. కార్యక్రమంలో యువ నాయకులు కందుల రోషిత్‌రెడ్డి, ఆలయ ఇఒ ఈదుల చెన్నకేశవరెడ్డి, దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ మూరబోయిన బాబురావు, మాజీ కన్వీనర్ తాతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, టిడిపి నాయకుల వక్కలగడ్డ మల్లికార్జున్, ఎఎంసీ చైర్మన్ తానికొండల వెంకటరెడ్డి, కాకర్ల శీను, జవ్వాజి భాషాపతినాయుడు, వరికుంట్ల అనిల్, కాసు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాసు వెంకటేశ్వర్‌రెడ్డి, చిన్నపరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ముక్కాల శ్రీను, అంజిబాబు పాల్గొన్నారు.



చిన్నారులకు ఆధార్ నమోదు చేస్తున్న నిర్వాహకులు

విద్యార్థులకు ఆధార్ నమోదు

ప్రజాశక్తి - సిఎస్ పురం రూరల్

మండలంలోని పెదరాజుపాలెం గ్రామంలోని 30 మంది విద్యార్థులకు శుక్రవారం ఆధార్ నమోదు చేశారు. గ్రామ సచివాలయంలో ప్రత్యేక ఆధార్ నమోదు క్యాంపు ఏర్పాటు చేశారు. 18 సంవత్సరాల లోపు 30 మంది చిన్నారులకు ఆధార్ నమోదు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి సుధాకరరెడ్డి తెలిపారు. క్యాంపులో డిజిపేట డిటెల్ అసిస్టెంట్ మమత, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-దర్శి

రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తమీం అన్సారియాను తెలుగుదేశం ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కోరారు. ఆమెను మర్యాద పూర్వకంగా కలెక్టర్ కార్యాలయంలో కలిసి నియోజకవర్గంలోని సమస్యలు విన్నవించారు. గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో సంబంధిత అధికారులను అప్రమత్తం చేయాలని కోరారు. అవసరమైన గ్రామాల్లో పట్టణంలో వాటర్ ట్యాంకుల ద్వారా మంచినీటిని అందించాలని కోరారు. సాగర్ కాలువ నీటిని కూడా అందించాలని కోరారు. తాగునీటి అంశంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామాల్లో చెరువులన్నీ నీటితో నింపామని తెలిపారు. వాటర్ ట్యాంకుల్లో నీరు ఉంచామని తెలిపారు. ఇప్పటికే ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. అవసరమైన చోట సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు



జిల్లా కలెక్టర్‌కు మొక్క అందజేస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారని డాక్టర్ లక్ష్మీ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో అంతర్గత రోడ్లు, అనుబంధ రోడ్లను నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనిపై కూడా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. రూ.50 లక్షల నిధులతో తిమ్మాయిపాలెం నుండి ఎస్టీ కాలనీ, కట్టుబడివారిపాలెం నుండి ఎస్సీ కాలనీ రోడ్డును నిర్మించేందుకు అనుమతి మంజూరు చేసినట్లు లక్ష్మీ తెలిపారు.

చిన్నారుల కుటుంబానికి పరామర్శ



చిన్నారులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్న డాక్టర్ లలిత సాగర్

ప్రజాశక్తి-కురిచేడు

కురిచేడులోని పడమర మాలపల్లెలో గురువారం ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు చిన్నారులు బత్తుల అభిషేక్ (10), బత్తుల పాల్ (8) మృతి చెందిన విషయం తెలిసిందే. ఒకరు 4వ తరగతి, మరొకరు 3వ తరగతి చదువుతున్నారు. ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడి మృతి చెందడంపట్ల టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వపరంగా సహాయం అందిస్తామని తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తక్షణ సహాయంగా కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు. డాక్టర్ లలిత్, టిడిపి మండల అధ్యక్షులు పిడతల నెమిలయ్య, టిడిపి మాజీ మండల అధ్యక్షులు కాట్రాజు నాగరాజు, దారం సుబ్బారావు, డాక్టర్ షేక్ సునీల్, డిసి అధ్యక్షులు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కురిచేడు : పడమరమాల పల్లెలో ఒకే కుటుంబంలో మృతి చెందిన ఇద్దరు చిన్నారులు బత్తుల అభిషేక్, బత్తుల పాల్ కుటుంబ సభ్యులను జిల్లా జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి సంతాపం తెలిపారు. తమ ప్రతినిధులను పంపి ఆ కుటుంబాన్ని ఓదార్చారు. తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి నుసుం వెంకటనాగిరెడ్డి, వైసిపి జిల్లా అదికార ప్రతినిధి గోగులమూడి లింగారెడ్డి, మాజీ సర్పంచ్ పోతిరెడ్డి నాగిరెడ్డి, నాయకులు నుసుం సుబ్బారెడ్డి, గుంటక నాసర్‌రెడ్డి, అంకె గోపాలకృష్ణ, సోషల్ మీడియా ప్రచార కమిటీ అధ్యక్షులు సంతోష్ కుమార్ ఉన్నారు.



చిన్నారులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్న వైసిపి నాయకులు

అలరించిన విద్యుత్ ప్రభలు



జనసేన, టిడిపి, వైసిపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభలు

ప్రజాశక్తి-దర్శి

దర్శిలోని సువర్చల సమేత శ్రీ ప్రసన్నాంజనేయస్వామి తిరుణాల 55వ వార్షికోత్సవ సందర్భంగా రాజకీయ పార్టీలు ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభలు అందర్నీ అలరించాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం ఆధ్వర్యంలో ఒక ప్రభ, జనసేన ఆధ్వర్యంలో మరొక ప్రభ, వైసిపి ఆధ్వర్యంలో ప్రభ ఏర్పాటు చేశారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో ఒక పాటకచేరి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్పీ ఆర్ దామోదర్ కూడా తిరుణాల సందర్భంగా దర్శిలో పర్యటించి పోలీసులకు సలహాలు అందించారు. ఈ సందర్భంగా డిఎస్పి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. సిఐలు వై రామారావు, హసన్, వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో ఎస్ఐలు మురళి, నాగరాజు, మల్లికార్జునతో పాటు డివిజన్‌లోని అన్ని మండలాల ఎస్ఐలు పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు.

మోడల్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-దర్శి

ఏపీ ఆదర్శ పాఠశాల దర్శిలో 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్‌కె హసీనాబాను తెలిపారు. ఓసి, బిసి విద్యార్థులకు రూ.150, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.75 ఫీజు ఆన్‌లైన్‌లో చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు స్కూల్‌లో సంప్రదించాలని అన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేయడానికి ఈ నెల 31వరకు గడువు ఉన్నట్లు తెలిపారు. ఆదర్శ పాఠశాల దర్శిలో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ (ఎంపిసి, బైపిసి, ఎంఇసి, సిఇసి) ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఓసి, బిసి విద్యార్థులు రూ.200, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.150 ఫీజు ఆన్‌లైన్‌లో చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.



ఠాగూర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఉపాధ్యాయులు

ప్రపంచ కవితా దినోత్సవం

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని తూర్పువీరాయపాలెం ఎంపియుపి పాఠశాలలో ఉపాధ్యాయని ఎస్‌కె మస్తాన్‌బి అధ్యక్షతన ప్రపంచం కవితాదినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ముందుగా విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మీనిగ శ్రీనివాస్ మాట్లాడుతూ విశ్వవ్యాప్త ప్రతికూల అంశాలను మార్చగలిగే శక్తి ఒక్క కవికే ఉందని అన్నారు. కనుక విద్యార్థులు కవి, రచయిత కలం నుండి జాలువారిన కవితలు, రచనలు విరివిగా చదవాలని ఉద్బోదించారు. ఎపిటిఫ్ జిల్లా నాయకులు బి నాగార్జున విక్రమ్ మాట్లాడుతూ ముక్కోటిదేవతల మూలస్తంభ పునాదులపై నిర్మితమైన భరత ఖండ మూఢ విశ్వాసాలను తన సాహిత్యం ద్వారా వెలుగెత్తిచాటిన విశ్వనరుడు గుర్రం జాషువాయని ఆయన కవితలు చదివి వినిపించాలని అన్నారు. సీనియర్ ప్రధానోపాధ్యాయులు పి దేవదాసు మాట్లాడుతూ కత్తిపట్టిన కథన క్షేత్రం కన్నా కలం పట్టిన కవన క్షేత్రం మిన్న అన్నారు. పాఠశాలకు విశ్వవ్యాప్త కవుల ఫోటోలను, కవితల పోటీలో విజేత విద్యార్థులకు ఎకెఎన్ ట్రస్ట్ ప్రతినిధి అట్లూరి రామారావు బహుమతులు, ధ్రువ పత్రాలు అందజేశారు. గెలుపొందిన విద్యార్థులు వారి కవితలు వినిపించారు.



అన్నదానం ప్రారంభిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డిఎస్పి

అన్నదానం ప్రారంభం

ప్రజాశక్తి-దర్శి

ఘనంగా సువర్చల సమేత ప్రసన్నాంజనేయస్వామి తిరుణాల సందర్భంగా భక్తులు ఏర్పాటు చేసిన అన్నదానంను తెలుగుదేశం ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డిఎస్పీ బి లక్ష్మీనారాయణ శుక్రవారం ప్రారంభించారు. అంతకుముందు ఆంజనేయ స్వామి గుడిలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్యతో కలిసి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో ఆమెను ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేయగా మరి కొంతమంది మజ్జిగ, పులిహోర పంపిణీ చేశారు. మాజీ మంత్రి సిద్ధ రాఘవరావు అభిమానులు మండాది సుబ్బారావు ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదాలు పంపిణీ చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా తెలుగుదేశం, జనసేన, వైసిపి ఆధ్వర్యంలో మూడు విద్యుత్ ప్రభలను పార్టీల వారీగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులకు పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

నేడు వెలుగొండ తిరునాళ్ల

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలోని గార్లదిన్నె పంచాయితీలోని వెలుగొండ శ్రీవెంకటేశ్వరస్వామి సన్నిధిలో కొలువైన శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వరస్వామి తిరుణాల శనివారం జరగనుంది. భక్తుల సౌకర్యార్థం ఆలయ సన్నిధిలో ఏర్పాట్లు చేసినట్లు ఇఒ ఈదుల చెన్నకేశవరెడ్డి, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి తెలిపారు. శనివారం తిరునాళ్ల సందర్భంగా టిడిపి, వైసిపి ఆధ్వర్యంలో రెండు విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేయనున్నారు. గార్లదిన్నె గ్రామానికి చెందిన టిడిపి నాయకులు జవాజి బాషాపతినాయుడు ఆధ్వర్యంలో ఉచితంగా నీటిని సరఫరా చేస్తున్నారు. దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పొదిలి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో కొనకనమిట్ల ఎస్ఐ టి రాజ్‌కుమార్ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

భగత్‌సింగ్ జీవితం యువతకు ఆదర్శం

డివైఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి కంకణాల ఆంజనేయులు

ప్రజాశక్తి-ముండ్లమూరు

దేశమాత దాశ్య శృంఖలాలను తెంచేందుకు ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన సర్దార్ భగత్ సింగ్ జీవితాన్ని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి కంకణాల ఆంజనేయులు పిలుపునిచ్చారు. పోలవరం ప్రాంతంలోని వేద ఫార్మా కాలేజీలో భగత్ సింగ్ 94వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ దేశ సంపదను కొల్లగొడుతూ, దేశ ప్రజలను బానిసలుగా చూస్తూ, అమానుషమైన పాలన సాగిస్తున్న బ్రిటీష్ సామ్రాజ్యవాదాన్ని ఈ దేశం నుంచి తరిమికొట్టాలని భగత్ సింగ్ నాయకత్వంలో యువత ఆనాడు విరోచిత పోరాటాలు సాగించారని అన్నారు. ఒకవైపు దేశ స్వాతంత్రం కోసం పోరాడుతూనే మరొకవైపు



మాట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు

దేశంలో ఉన్న అనాగరికమైన కుల వ్యవస్థ నిర్మూలన జరగాలని, మత మూఢభావాలు అంతరించాలని భగత్ సింగ్ ఆశించారని తెలిపారు. భగత్ సింగ్ ఆశయాలను సాధించేందుకు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నేటి యువతరం ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కెవి పిచ్చయ్య మాట్లాడుతూ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా వారం రోజులపాటు యువతలో స్ఫూర్తి నింపే విధంగా సభలు సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్నికలకు ముందుగా పాలక పార్టీల నేతలు వాగ్దానాల వరద పాలించి ఎన్నికల అనంతరం విస్మరిస్తున్నారని అన్నారు. మెగా డీఎస్సీ, నిరుద్యోగ భృతి ఎప్పుడు అమల్లోకి వస్తాయో అంతుబట్ట లేదని అన్నారు. నిరుద్యోగం పెరిగిపోయి సమాజంలో అరాచకం పెచ్చరిల్లే ప్రమాదం ఏర్పడుతున్నదని అన్నారు. ముందుగా కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. యువతకు దేశ భక్తి భావాలు కలిగిస్తున్న డివైఎఫ్ఐని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మండల కార్యదర్శి బోడపాటి హనుమంతరావు పాల్గొన్నారు.

సూక్ష్మ, మధ్యతరహా సంస్థల అభివృద్ధిపై మాగుంట ప్రశ్న

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

"స్వావలంబన ఇండియా నిధి పథకం" ఏర్పాటుపై పరిశోధన, కేటాయించిన - వాడిన నిధులు, అవగాహన కార్యక్రమాల అమలుపై ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల శాఖ సహాయ మంత్రి సుశ్రీ శోభా కరంద్లాజే సమాధానమిస్తూ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు పెరుగదలకు, పెద్ద యూనిట్లుగా మారడానికి "స్వావలంభన ఇండియా నిధి పథకం"లో రూ.50 వేల కోట్లు ఈక్విటీ ఫండ్ ఏర్పాటు చేశామన్నారు. ఇందులో 2025 ఫిబ్రవరి 28 నాటికి దేశం మొత్తంలో 577 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు, ఆంధ్రప్రదేశ్‌లో 3 సంస్థలు లబ్ధి పొందాయని తెలిపారు. కేంద్ర పథకం కావటంతో రాష్ట్రాలకు నిధులు విడుదల చేయబడవని, జాబితాలో 60 రకాల నిధులు చేర్చబడ్డాయన్నారు. 577 సంస్థలకు రూ.10,979 కోట్లు సహాయం అందజేశామన్నారు. ఎన్‌విసిఎఫ్ఎల్ సంస్థకు రూ.1,722 కోట్లు ఇవ్వగా రూ.1,642 కోట్లు ఖర్చు చేసిందన్నారు. దేశంలోని సంస్థలు, పరిశ్రమ సంఘాలకు ఈ పథకంపై అవగాహన కల్పించేందుకు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల మంత్రిత్వ శాఖ, ఎన్‌విసిఎఫ్ఎ సంస్థ వర్క్ షాపులు, సమావేశాలను నిర్వహిస్తున్నాయని కేంద్రమంత్రి తెలియజేశారు.



శ్రీరామచంద్రమూర్తిని సన్మానిస్తున్న దృశ్యం

వైభవంగా కవితా దినోత్సవం

ప్రజాశక్తి-వేటపాలెం

మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో శుక్రవారం కవితా దినోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చినగంజాంకు చెందిన సాహితీ వేత్త శ్రీరామచంద్రమూర్తి ముఖ్య అతిథిగా విచ్చేసి మూడు వందల మంది విద్యార్థులకు బోధన, బోధనేతర సిబ్బందికి తెలుగు సాహిత్యంలోని గొప్పతనాన్ని గురించి తెలుగు నేర్చుకోవలసిన ఆవశ్యకతను గురించి వివరించారు. తనచే రచింపబడిన అనేక కవితలను అత్యంత మధురంగా గానం చేశారు. విద్యార్థులంతా వారి కవితలకు మంత్రముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కూడా కవితా గానం చేశారు. శ్రీరామచంద్రమూర్తి చివరగా విద్యార్థులకు చక్కని మానసిక బోధనను కూడా చేయటం జరిగింది. అనంతరం శ్రీరామచంద్ర మూర్తికి పాఠశాల తరుపున ఆత్మీయమైన సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో పి.ఈటి మమత, రికార్డు అసిస్టెంట్ పల్లక శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-వేటపాలెం

సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, చీరాల విద్యార్థులు ఇటీవల ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, కాలేజ్ ఆఫ్ ఫార్మాసూటికల్ సైన్సెస్ గుంటూరులో యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ వారిచే స్పాన్సర్ చేయబడిన "రీసెంట్ అడ్వాన్స్‌మెంట్స్ ఇన్ సాఫ్టేర్ బేస్డ్ అప్రోచెస్ ఇన్ ఫార్మసూటికల్ రీసెర్చ్ " అనే అంశంపై జరిగిన జాతీయ సెమినార్‌లో మొదటి బహుమతి సాధించారని కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు శుక్రవారం తెలిపారు. ఈ పోటీలలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన సుమారు 600 మంది ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వి.వి నాగేశ్వర రావు తెలిపారు. పోస్టర్ ప్రజెంటేషన్స్‌లో విద్యార్థులు పి.పావనికి మొదటి బహుమతి, బి.దివ్యశ్రీకి రెండవ బహుమతి, పి.దివ్యశ్రీ, యస్. కె. హసీనాలకు మూడో బహుమతి, యస్. కె. హసీనాకు ఒరల్ ప్రజెంటేషన్స్‌లో



విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

మూడో బహుమతి లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన అభినందన సభలో ప్రతిభ చూపిన విద్యార్థులను సెక్రటరీ వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

ప్రజాశక్తి-అద్దంకి : మణికేశ్వరంలోని సచివాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీలో జరిగిన పనులకు సంబంధించి ఆడిట్ వారు సేకరించిన రికార్డులను అధికారి శ్రీనివాస్ గ్రామ సభలో చదివి వినిపించారు. స్థానిక టీడీపీ నేత కరిముల్లా మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నూతన ఒరవడికు శ్రీ కారం చుట్టిందన్నారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి చేపడుతున్న పార దర్శకమైన పాలనకు నిలువుటద్దంలా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి ప్రిస్కిల్లా, స్థానిక టీడీపీ నాయకులు మీరావలి, నాగయ్య, బడావలి, అశోక్, బలరామి రెడ్డి ఉన్నారు.

రేపు నల్లబర్లీ పొగాకు రైతుల సదస్సు

ప్రజాశక్తి-ఇంకొల్లు

ఇంకొల్లులో ఈనెల 23న ఆదివారం నల్లబర్లీ పొగాకు రైతుల సదస్సు నిర్వహిస్తున్నట్లు బాపట్ల జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు కందిమల్ల రామకోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి తలపనేని రామారావులు తెలిపారు. నల్లబర్లీ పొగాకు వ్యాపారులు, పొగాకు కంపెనీలు కొనుగోలు చేయుటకు నేటికీ ముందుకు రాకపోవడంతో రైతులు, కౌలు రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం కూడా కొనుగోలుకు ముందుకు వచ్చే పరిస్థితి లేదని అన్నారు. ప్రభుత్వమే పొగాకు బోర్డు ఏర్పాటు చేసి నల్లబర్లీ పొగాకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పర్చూరు, ఇంకొల్లు తదితర మండలాలలోని రైతులు ఈ సదస్సుకు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ఎస్‌సి వర్గీకరణకు ప్రభుత్వ తీర్మానం హర్షణీయం

ప్రజాశక్తి-అద్దంకి

ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం ముందడుగు వేయడం హర్షణీయమని టీడీపీ, ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీలను ఏబీసీడీలుగా వర్గీకరించాలని డిమాండుతో మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమం నడిపించారన్నారు. ఎన్నికలకు ముందు కూటమి నాయకులు ఈ మేరకు హామీ ఇచ్చారని తెలిపారు. సీఎం చంద్రబాబు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందరేశ్వరిలు అధికారంలోకి వచ్చిన వెంటనే వర్గీకరణ చేయటానికి కృతనిశ్చయంతో ముందడుగు వేశారన్నారు. ఇందులో భాగంగా నిన్న అసెంబ్లీలో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చర్చించి, తీర్మానం చేసి కేంద్ర ఎస్సీ కమిషన్‌కి రిపోర్టు పంపించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, కూటమి ప్రభుత్వానికి పార్టీ ఎస్సీ సెల్ నాయకులు, అద్దంకి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు పూనూరి రమేష్, టీడీపీ కొరిశపాడు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు మంద నాగేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ అద్దంకి మండల అధ్యక్షులు నాగిపోగు చక్రవర్తి మాదిగ, రేణింగివరం మాజీ సర్పంచ్ అమర్త పూరి ఏసోబు, అరిగెల నాగరాజు, పూనూరి నెహేమియా, పసుమర్తి సామ్యూల్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దాసరి బుల్లయ్య, మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ విక్రయాలపై శిక్షణ

ప్రజాశక్తి-అద్దంకి

మహిళలు తయారు చేసిన వస్తువులను ఆన్‌లైన్‌లో అమ్ముకాలు చేసుకునేలా ఓఎన్‌డిసిపై పట్టణంలోని వెలుగు కార్యాలయంలో శుక్రవారం మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం వెంకటేశులు మాట్లాడుతూ మహిళలు తయారు చేసిన వస్తువులను ఆన్‌లైన్‌లో అమ్ముకోవడానికి ఈ డిజిటల్ యాప్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ డిజిటల్ యాప్‌ను ప్రతి ఒక్క మహిళ వారి సెల్‌ఫోన్‌లో డౌన్లోడ్ చేసుకోవడం వల్లన మీరు తయారు చేసిన వస్తువులను మీరే దేశ విదేశాల్లో కూడా అమ్ముకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర, రవి, విఓఏలు, మండల సమాఖ్య అకౌంటెంట్‌లు, మహిళలు పాల్గొన్నారు.

విద్యుత్ మోటారు ఏర్పాటు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

భట్టిప్రోలు గ్రామంలోని ఎంఈఓ కార్యాలయం వద్ద వేమవరం కాల్వ కట్ట మీద ఉన్న నీటి సరఫరా మోటర్ రిపేర్‌కు వచ్చింది. ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ ధార రవి కిరణ్మయి దృష్టికి రాగా వెంటనే స్పందించి పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి వాటర్ స్కీము సిబ్బందితో రిపేర్ అయిన మోటార్ స్థానంలో కొత్త మోటర్ ఏర్పాటు చేశారు. శుక్రవారం ఆమె పనులను పర్యవేక్షించారు. అలాగే త్వరితగతిన నూతన మోటారును ఏర్పాటు చేసి రేపు ఉదయానికి దళిత వాడ వాటర్ ట్యాంకు, అద్దేపల్లి వాటర్ ట్యాంకు మరియు కూరగాయలు మార్కెట్ దగ్గర ఉన్న వాటర్ ట్యాంకులు ద్వారా వచ్చే ఏరియాలకు నీటి సరఫరా చేయగలమని సర్పంచ్ తెలిపారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి-భట్టిప్రోలు

భట్టిప్రోలు మండలంలోని ఓలేరు గ్రామానికి చెందిన డొక్కు వెంకటేశ్వర రావు రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా చికిత్స కోసం బిల్లను వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం కార్యాలయానికి పంపించారు. దీంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ఓసి రూపంలో రూ.2.50 లక్షలు మంజూరయ్యాయి. ఈ చెక్కును శుక్రవారం వేంకటేశ్వర రావు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు అందజేశారు.

పొన్నలూరు : మండలంలోని పెద్ద వెంకన్నపాలెం గ్రామానికి చెందిన తుమాటి శ్రీలతకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేశారు. శ్రీలత హైదరాబాద్ ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో డెలివరీ నిమిత్తం అయిన ఖర్చులు ఒక లక్ష 30 వేల రూపాయలు దానికి సంబంధించి రిలీఫ్ ఫండ్‌కు అప్లై చేయగా శుక్రవారం నాయుడుపాలెంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి నివాసం వద్ద 64 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్‌ను శ్రీలత మామకు అందజేశారు. శ్రీలత మామగారు మాట్లాడుతూ మా ఇబ్బందులు తెలిసి మాకు సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మంత్రి బాల వీరాంజనేయ స్వామికి కృతజ్ఞతలు తెలియజేశారు.

25న మండల సమావేశం

ప్రజాశక్తి-ఇంకొల్లు

ఇంకొల్లు మండల అభివృద్ధి కార్యాలయంలో ఈనెల 25న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఇంకొల్లు ఎంపీడీవో జి.శ్రీనివాసరావు తెలిపారు. ఎంపీపీ బండారు అనూష ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ఎంపీటీసీలు మండలంలోని అన్ని శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొనాలని తెలిపారు. ఇప్పటికే అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఇందుకు సంబంధించిన సమావేశం వివరాలతో కూడిన పత్రాలను అందించినట్లు తెలిపారు.

నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు : దామచర్ల

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు ఆర్‌డబ్ల్యుఎస్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే నివాసంలో ఆర్‌డబ్ల్యుఎస్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచినీటికి అవసరమైన నిధులు వెచ్చించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఒంగోలు మండలం, రూరల్ మండలం, కొత్తపట్నం మండలం, ఒంగోలు నగరంలో ప్రజలకు ఎవరూ మంచినీటి కోసం ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. ఒంగోలు నగరంలోని శివారు ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేయాలన్నారు. వేసవి దృష్ట్యా ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు మంచినీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయాలని సూచించారు. అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ బాల శంకరరావు, ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మా నాయక్, ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇలు, ఎఇలు, మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల

క్రికెట్ బెట్టింగ్ జోలికెళ్లొద్దు

ఎస్‌పి ఎఆర్.దామోదర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

అమాయక ప్రజలను, యువకులను లక్ష్యంగా చేసుకొని, ఎక్కువగా డబ్బు సంపాదించవచ్చని ఆశలు రేకెత్తించేలా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తే చూస్తే ఊరుకోమని ఎస్‌పి ఎఆర్.దామోదర్ హెచ్చరించారు. ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్‌లు జరగనున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీస్ బందాలను ఏర్పాటు చేసి విస్తతంగా తనిఖీలు నిర్వహిస్తూ నిఘా పెట్టామన్నారు. క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడే కొంత మంది వ్యక్తులను గుర్తించామన్నారు. క్రికెట్ బెట్టింగ్‌లతో సంబంధాలు ఉన్న పాత నేరస్తులపై బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. యువత, విద్యార్థులు బెట్టింగ్ జోలికి వెళ్లకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. క్రికెట్ బెట్టింగ్ చట్టవిరుద్ధమని, ఇది ఆర్థికంగా, సామాజికంగా జీవితాలను నాశనం చేస్తుందన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. క్రికెట్ బెట్టింగ్‌తో కుటుంబాలు చిన్నాభిన్నమవు తున్నాయన్నారు. వినోదం కోసం మాత్రమే క్రికెట్ మ్యాచ్ లు చూడాలన్నారు .శ్రమించ`కుండా వచ్చే నగదు వెనుక అనేక నష్టాలు దాగి ఉంటాయని వీటిని యువత గుర్తెరగాలన్నారు. పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. బెట్టింగ్ వెబ్‌సైట్, యాప్స్ పై నిఘా పెట్టినట్లు తెలిపారు. నిర్వాహకులను గుర్తించటం, వారి బ్యాంకు అకౌంట్స్, ప్రాపర్టీని సీజ్ చేయటంతో పాటు అకౌంట్స్ డబ్బులు బదిలీలను పరిశీలించామన్నారు. ఎపి జూద చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే సస్పెక్ట్ షీట్లు తెరుస్తామని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిస్తే ఆ సమాచారాన్ని డయల్ 112/100కు లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్‌కు 9121102266 సమాచారమివ్వాలన్నారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్‌పి తెలియజేశారు.




మాట్లాడుతున్న ఎస్‌పి దామోదర్

పంట నీటి కుంటలు నిర్మించాలి

కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

పంట నీటి కుంటలు యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. పల్లె పండుగ, పంట నీటి కుంటల నిర్మాణంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో శుక్రవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. భవిష్యత్తులో నీటి ఎద్దడిని తట్టుకోవడానికి పంట నీటి కుంటలు నిర్మించాలని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 1.55 లక్షల పంట నీటి కుంటలు జూన్ నెల చివరిలోపు నిర్మించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. కేవలం నిరుపేదలకు మాత్రమే ఉపాధి హామీ ద్వారా పారదర్శకంగా పనులు కల్పించాలన్నారు. పండ్ల తోటల సాగు విస్తీర్ణం ఏడాదిలో ఒక లక్ష ఎకరాలకు పెరగాలన్నారు. అనంతరం అనుబంధ శాఖల జిల్లా అధికారులు, ఎంపిడిఒలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. బాపట్ల జిల్లాలోని 276 గ్రామ పంచాయతీలలో 4,000 పంట నీటి కుంటలు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. శనివారం అన్ని ప్రాంతాలలో నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. భవిష్యత్తులో నీటి ఎద్దడి నుంచి రైతులను కాపాడటానికి పంట నీటి కుంటలు ఎంతో గానో ఉపయోగ పడతాయని తెలిపారు. పంట నీటి కుంటల పక్కనే కూరగాయల సాగు చేస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.ఇప్పటికే అధి కారికంగా 1,524 పంట నీటి కుంటలు మంజూరు కాగా పనులు జరుగు తున్నాయన్నారు. తక్షణమే అనువైన ప్రాంతాలను ఎంపిక చేసి ఏప్రిల్ 8 నాటికి 92 శాతం పనులు పూర్తి చేయాలన్నారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా 881 సిసి రోడ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారుల ద్వారా 157.5 కిలోమీటర్ల మేర సిసి రోడ్లు నిర్మాణం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 15లోపు రోడ్ల పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. పూర్తిచేసిన సిసి రోడ్లను ఉగాది పండుగ రోజున ప్రారంభించాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడకుండా ఆర్డబ్ల్యుఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 12,500 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై అధికారులు దష్టి పెట్టాలన్నారు. చెత్త సంపద కేంద్రాలు సమర్థంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.


వీక్షణ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వెంకట మురళి

జిల్లా నూతన గేయానికి రూపకల్పన

బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా గీతాన్ని పాడాలని జిల్లా కలెక్టర్ జె .వెంకట మురళి చేసిన విజ్ఞప్తి మేరకు ప్రముఖ గాయకుడు మనో నాగూర్ బాబు జిల్లా కలెక్టర్‌ను ఆయన చాంబర్‌లో శుక్రవారం కలిశారు. చందోలు బంగ్లాముఖి దేవాలయానికి వెళ్తూ మార్గమధ్యలో నాగూర్ బాబు కలెక్టర్‌ను కలిశారు. కలెక్టర్ ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం 10 నిమిషాల పాటు జిల్లా గీతంపై చర్చించారు. కలెక్టర్ కోరిక మేరకు బాపట్ల జిల్లా గీతాన్ని ఆలపించడానికి నాగూర్ బాబూ అంగీకరించారు. బాపట్ల జిల్లా గీతాన్ని తయారు చేయాలని గత ఏడాది కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భావపురి పుస్తకోద్యమ సమితి వారు బాపట్ల చరిత్రను ప్రతిబింబించే విధంగా జిల్లా గీతాన్ని రచించాలని రచయితలకు విజ్ఞప్తి చేస్తూ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు 10 ఎంట్రీలు వచ్చాయి. వీటిని అప్పటి జిల్లా విద్యాశాఖ అధికారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిటీ పరిశీలించింది. భావపురి రచయితల సంఘం కార్యదర్శి నందిరాజు విజయ్ కుమార్ రచించిన గీతాన్ని బాపట్ల జిల్లా గీతంగా ఎంపిక చేశారు. బాపట్ల జిల్లా విశిష్టతపై ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ప్రచురించిన కరపత్రాన్ని కలెక్టర్ నాగూర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు, కాకుమాను గురుకుల పాఠశాల సంగీత ఉపాధ్యాయురాలు అచ్యుతుని నాగపూర్ణ రమాదేవి, పుస్తకోద్యమ సమితి కార్యదర్శి జివి. తదితరులు పాల్గొన్నారు.



నాగూరు బాబుతో చర్చిస్తున్న జిల్లా కలెక్టర్ వెంకట మురళి

బీచ్‌లను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలి

బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జిల్లా లోని బీచ్‌లను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. పర్యాటక రంగం అభివద్ధిపై వివిధ శాఖల అధికారులతో జేసీ చాంబర్‌లో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ సూర్యలంక బీచ్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పంచాయతీ నిధులతో అభివద్ధి పనులు చేపట్టాలన్నారు. తక్షణమే పంచాయితీలో తీర్మానాలు చేసి నివేదిక పంపాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా నాలుగు బీచ్ లలో సామాజిక మరుగుదొడ్లు నిర్మిస్తామన్నారు. సూర్యలంక బీచ్‌లో 40 మరుగుదొడ్లు, చీరాల ఓడరేవులో 20 మరుగుదొడ్లు, రామాపురం బీచ్‌లో 10, కర్లపాలెం లో ఎనిమిది మరుగుదొడ్ల నిర్మాణం తక్షణమే చేపట్టాలన్నారు. బీచ్ అభివద్ధి పనులు ఏప్రిల్ 4న ప్రారంభించాలన్నారు. జిప్ ట్రైన్, ఫెడల్ బోటింగ్, ఓపెన్ థియేటర్, చీరాలలో చెక్క బ్రిడ్జి తదితరమైన సౌకర్యాలతో పర్యాటకులకు మరింత ఆహ్లాదాన్ని ఇచ్చేలా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి, అటవీ శాఖ అధికారి భీమయ్య, డిపిఒ ప్రభాకర్, మత్స్యశాఖ ఏడీ కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు


మాట్లాడుతున్న జేసీ